epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక




సంపుటి : 02 | సంచిక : 176 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 25 నవంబర్ 2025 | పేజీలు : 04



## మెనూ ప్రకారం భోజనం అందించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- తరిగొప్పులలలో కలెక్టర్ విస్తృత పర్యటన
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చీరల పంపిణీ, కేజీవీబీలో తనిఖీలు

3 లో



## ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పోతుంది

- కుక్క కాటుకు కూడా మందు లేకపోతే ఎట్లా ..
- కేంద్ర మంత్రి బండి సంజయ్

4 లో



# దిక్కున్నోడికి చెప్పుకో.. పో..!

## మేం కట్టం.. వేరే వాళ్లను కట్టనివ్వం..

- తాపీ మేస్త్రీ సంఘం జులూం
- ఇంటి యజమానికి బెదిరింపులు
- వరంగల్ రామన్నపేటలో ఘటన
- మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

ఇంటి కోసం రూ. 1 లక్ష అడ్వాన్స్ తీసుకొని, కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టాడో తాపీ మేస్త్రీ. మొత్తం రూ. 11 లక్షలకు అగ్రిమెంట్ చేసుకోగా.. విడతల వారీగా రూ. 4 లక్షలు చెల్లించాడు సదరు యజమాని. డబ్బులు తీసుకున్నప్పటికీ పని సక్రమంగా చేపట్టక పోవడంతో స్లాబ్ బీటలువారి.. పిల్లర్లు కుంగిపోయే పరిస్థితి నెలకొంది. బిత్తరపోయిన యజమాని ఇందేటని ప్రశ్నించగా ఉల్టా ఆయన్నే బెదిరిస్తున్నారు తాపీ మేస్త్రీ యూనియన్ నాయకులు.. ఒప్పదం ప్రకారం.. మిగిలిన రూ. 6 లక్షలు చెల్లించాల్సిందేనని.. గొడవ చేసినందున అగ్రిమెంట్ కాన్సిల్ అవుతుందని .. లేదా పాత మేస్త్రీతో పనులు చేయించాలంటే రూ. 15 లక్షలు కట్టాల్సిందేనని జులూం ప్రదర్శిస్తున్నారు. అలా కుదరకపోతే.. మేం కట్టం.. వేరే వాళ్లను కట్టనియ్యం.. అంటూ హెచ్చరిస్తూ యజమానిని ముప్పతిప్పలు పెడుతున్నారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితుడు చేసేదేంలేక పోలీసులను ఆశ్రయించారు. వరంగల్ రామన్నపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది.

*- మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి*

2



## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

2 లో



# దిక్కున్నోడికి చెప్పుకో.. పో..!

## మేం కట్టం.. వేరే వాళ్లను కట్టనివ్వం..

- తాపీ మేస్త్రీ సంఘం జులూం
- ఇంటి యజమానికి బెదిరింపులు
- వరంగల్ రామన్నపేటలో ఘటన
- మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

**ఇంటి కోసం రూ. 1 లక్ష అడ్వాన్స్ తీసుకొని, కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టాడో తాపీ మేస్త్రీ. మొత్తం రూ. 11 లక్షలకు అగ్రిమెంట్ చేసుకోగా.. విడతలవారీగా రూ. 4 లక్షలు చెల్లించాడు సదరు యజమాని. డబ్బులు తీసుకున్నప్పటికీ పని సక్సమంగా చేపట్టకపోవడంతో స్లాబ్ బీటలువారి.. పిల్లర్లు కుంగిపోయే పరిస్థితి నెలకొంది. బిత్తరపోయిన యజమాని ఇందేటని ప్రశ్నించగా ఉల్టా ఆయన్నే బెదిరిస్తున్నారు తాపీ మేస్త్రీ యూనియన్ నాయకులు.. ఒప్పందం ప్రకారం.. మిగిలిన రూ. 6 లక్షలు చెల్లించాల్సిందేనని.. గొడవ చేసినందున అగ్రిమెంట్ కాన్సిల్ అవుతుందని .. లేదా పాత మేస్త్రీతో పనులు చేయించాలంటే రూ. 15 లక్షలు కట్టాల్సిందేనని జులూం ప్రదర్శిస్తున్నారు. అలా కుదరకపోతే.. మేం కట్టం.. వేరే వాళ్లను కట్టనియ్యం.. అంటూ హెచ్చరిస్తూ యజమానిని ముప్పతిప్పలు పెడుతున్నారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితుడు చేసేదేంలేక పోలీసులను ఆశ్రయించారు. వరంగల్ రామన్నపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది.** - మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి

### అసలేం జరిగింది

గ్రేటర్ వరంగల్‌లోని ఇంటి నెంబర్ 15-7-247/1 రామన్నపేటకు చెందిన కడారి ఆశాలు అనే వ్యక్తి అదే కాలనీలో ఇంటి నిర్మాణం చేపట్టాడు. కాలనీకి చెందిన దుబ్యాల కృష్ణ అనే తాపీమేస్త్రితో తన భవనంపై రెండో అంతస్తు నిర్మాణం కోసం పెద్ద మనుషుల సమక్షంలో రూ. 11 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. అడ్వాన్స్‌గా మొదట రూ. లక్ష తాపీమేస్త్రికి అందజేశాడు. ఆ తర్వాత రూ. 3 లక్షల నగదుతోపాటు 1 లక్ష విలువైన మెటీరియల్ అందజేశారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. నిర్మాణ పనుల్లో తాపీ మేస్త్రీ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. తూతూమంత్రంగా పనులు ముగించాడని బాధితుడు వాపోతున్నాడు.

### స్లాబ్‌లో బీటలు ..

స్లాబ్‌లో బీటలు పడ్డ దగ్గర కెమికల్‌తో పూర్తి చేయకుండానే అంతస్తు పిల్లర్లను నిర్మించాడు. మరుసటి రోజు నుంచి వర్షాలు పడడంతో కింది అంతస్తు మొత్తం కురుస్తున్నది. ఇల్లు మొత్తం షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. స్లాబ్ ఇష్టం వచ్చినట్లు పోయడంతో ఎక్కడి నీరు అక్కడే నిలుస్తున్నది. దీంతో మేస్త్రిని పిలిచి వెంటనే మరమ్మతు పనులు పూర్తి చేయించాడు. మళ్లీ కొద్ది రోజులకు సెంట్రల్ సెంట్రింగ్‌ను విప్పడంతో స్లాబ్ మొత్తం చీలికలు వచ్చాయి. ఇందేంటని ప్రశ్నించగా.. సదరు సుతారి మేస్త్రీ నిర్లక్ష్య సమాధానం చెప్తున్నాడు. పంచాయితీ మేస్త్రీల సంఘంకు చేరడంతో సదరు మేస్త్రీ తరుపున 20 మంది పెద్ద మనుషులు భవనాన్ని పరిశీలించి నాసిరకం పనులు నిజమేనని గుర్తించారు. మరోమారు పది మంది వచ్చి పరిశీలించారు.

### డబ్బులు ఇవ్వడం కుదరదు..

ఆ తర్వాత మీరు సంఘంలో రూ. 4 వేలు కట్టి రసీదు పొందితేనే మేం మాట్లాడతామని చెప్పడంతో సరే అన్న ఇంటి యజమానికి మళ్లీ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఇంటి నిర్మాణంలో నాణ్యత లోపించింది వాస్తమే అని, అందుకు సదరు సుతారి నష్ట పరిహారం కింద రూ. 3 వేలు ఇస్తాడు. మీరు ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం.. రూ. 4 లక్షలు మాత్రం తిరిగి ఇవ్వడం కుదరదు అని తేల్చిచెప్పడంతో బాధితుడు బిత్తరపోయాడు. అంతేగాక ఒప్పదం ప్రకారం.. మిగిలిన రూ. 6 లక్షలు చెల్లించాల్సిందేనని.. గొడవ చేసినందున అగ్రిమెంట్ కాన్సిల్ అవుతుందని .. లేదా పాత మేస్త్రీతో పనులు చేయించాలంటే రూ. 15 లక్షలు కట్టాల్సిందేనని బాధితుడిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. అలా కుదరకపోతే.. మేం కట్టం.. వేరే వాళ్లను కట్టనియ్యం.. అంటూ హెచ్చరిస్తూ యజమానిని ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఇదేంటని ప్రశ్నించగా.. మీరు ఎక్కడికి వెళ్లి ఫిర్యాదుచేసినా పర్వాలేదు. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి.. అంటూ వేధింపులకు గురిచేస్తుండటంతో సదరు ఇంటి యజమాని న్యాయం చేయాలని కోరుతూ కన్నీటిపర్యం అవుతున్నాడు. ఈమేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో తాపీ మేస్త్రిపై ఫిర్యాదు చేశాడు.





# చేర్యాలలో మానవహారం

**చేర్యాల, మన చౌరాస్తా :** బ్రిటీష్ తెల్లదొరల చేతిలో భంధీ అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసిన వందేమాతరం గీతం 150ఏళ్ళు పురస్కరించుకుని ఈ రోజు చేర్యాల మండలంలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆద్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది. ఈసందర్భంగా మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ గారు మాట్లాడుతూ బంకీంచంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్పూర్తిగా నిలిచిందని తెలిపారు.లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు.భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్పూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్పూర్తి వంతమైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్పూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్‌గౌడ్ , సీనియర్ నాయకులు సత్యవర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దిలింగం,కొట్టే చంద్రమౌళి,కుర్రారం బాల్ నర్సయ్య, అవుశెర్ల నరసింహులు,ఆరేళ్ల సురేందర్,గుడ్ల అంజయ్య ,వెలుగుల వినయ్,మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ ,మండల కార్యదర్శి గంధాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కేతోజు సాయి కుమార్ చారి,మారబోయిన మహేష్,నరేష్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నీరేష్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వివరించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, చట్టరీత్యా నిషేధమని, దీని వల్ల కలిగే పరిణామాలు మరియు ప్రమాదాల గురించి విద్యార్థులను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ఘోరమైన ప్రమాదాలు, జరిమానాలు, శిక్షల గురించి వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, అతివేగం, సిగ్నల్స్ పాటించడం వంటి ఇతర రోడ్డు భద్రతా నియమాల ఆవశ్యకతను తెలియజేశారు.





# తరిగొప్పులలో కలెక్టర్ విస్తృత పర్యటన

■ పలు తనిఖీ లు, పరిశీలనలు చేసిన రిజ్వాన్ బాషా

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తరిగొప్పుల మండలంలో సోమవారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు తనిఖీలు చేయడంతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతీ మహిళకి చీర అందాలని పంచాయతీ సెక్రటరీకి సూచనలు చేశారు. అనంతరం అబ్దుల్ నాగారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత అదే గ్రామ పంచాయతీలో జరుగుతున్న చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గౌరవంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వెల్లడించారు. చివరగా కేజీవీబీని సందర్శించి మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే ప్రతీ వస్తువుని కలెక్టర్ పరిశీలించి, సరుకులను ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించుకోవాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో అందరికి హెల్త్ కార్డులు వచ్చాయా... లేదా అని.. తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.



# కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**జనగామ, మన చౌరాస్తా :** రాహుల్ గాంధీ పై ఉత్తరప్రదేశ్ పోలీసులు అనుచితంగా వ్యవహరించిన తీరును వ్యతిరేకిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 2020 అక్టోబర్ 02 నెల్లుట్ల బై పాస్ లో రాస్తారోకో చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టగా ఆ కేసు విచారణలో భాగంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం జనగామ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. హాజరైన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కీసర దిలీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోనసి క్రాంతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆఫ్రోజ్, మహేష్, మధు, సాయి, శ్రీనివాస్, వినోద్ ఉన్నారు.

# సూర్యాపేటలో కల్లుగీత కార్మికుల రణభేరి



**భీమదేవరపల్లి, మనచౌరాస్తా :** ఈనెల 28న సూర్యాపేటలో నిర్వహించనున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభను ఘన విజయవంతం చేయాలని గీతకార్మికులు పిలుపునిచ్చారు. కొత్తకొండ గ్రామంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షులు బుర్ర సమ్మె గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు వల్లాల రాజమౌళి, మండల కార్యదర్శి గోప గోని సుమన్ గౌడ్, కార్యవర్గ సభ్యుడు నల్లగోని కనకయ్య పాల్గొన్నారు. తద్వారా కొత్తకొండ గ్రామ సొసైటీ అధ్యక్షులు మొగలవైన కిష్టయ్య, కార్యదర్శి కోతి రవి, సింగం సమ్మయ్య ఆధ్వర్యంలో గీతకార్మికులు ఏకమై ఈనెల 28న జరగబోయే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరై కార్మికుల హక్కుల సాధనకు రణభేరి మోగించాలని కోరారు. కల్లుగీత కార్మికుల సమస్యలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంశాలపై ఈ మహాసభ కీలకంగా ఉండనుందని పేర్కొన్నారు.




# ఉపాధ్యాయులకు శిక్షణా శిబిరం



జనగామ, మన చౌరాస్తా : విద్యార్థులకు నైతిక విలువలు, పాజిటివ్ లెర్నింగ్, వ్యక్తిత్వ వికాసం, సామాజికాభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ, నాయకత్వ ప్రస్థానం, సేవాదృక్పథం తదితర అంశాలపై బోధనాంశలు గల లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం విద్యార్థులకు వరం లాంటిదని లయన్స్ క్వెస్ట్ మాస్టర్ ట్రైనర్ లయన్ కొండపల్లి రేణుక అన్నారు. జిల్లా కేంద్రం జనగామలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణా శిబిరంలో పాల్గొని ఆమె శిక్షణ ఇస్తున్నారు. సోమవారం ఉదయం ఏకశిల బిఇడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్వెస్ట్ జిల్లా చైర్మన్ లయన్ కానుగంటి సుభాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న పది పాఠశాలల నుండి 25 మంది టీచర్లు శిక్షణ శిబిరం లో పాల్గొంటున్నారని, వారు ఈ రెండు రోజులపాటు పాటించవలసిన నియమాలను వివరించారు. ప్రారంభోత్సవ వేడుక లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా విద్యార్థులు తమ సత్ప్రవర్తన ద్వారా ఉత్తమ పౌరులుగా రాణించుటకు లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమ నిర్వహణ లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంలో లయన్ కొండపల్లి రేణుక అందిస్తున్న సహకారం అద్భుతమని అన్నారు. అరుదైన ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ టీం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న రీజియన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు అభ్యాసకులకు అభినందనలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కారంపూడి సత్యనారాయణ, కోశాధికారి లయన్ సుదగాని ప్రవీణ్, శిబిరం కోఆర్డినేటర్ లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, ఏకశిల బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పట్టణంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్, గీతాంజలి ఉన్నత పాఠశాల, శ్రీ అరబిందో హై స్కూల్, ఎస్. పి. ఆర్. హైస్కూల్, సాన్ మారియా హై స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ హైదరాబాద్ రోడ్, సెయింట్ పాల్స్ హై స్కూల్, గౌతం మోడల్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ టౌన్ పాఠశాలల నుండి 25 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని కొమురవెల్లి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా అనేక పథకాలను కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మహిళలను ఉన్నత స్థానంలో నిలపడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు చింతల రమేష్ ఇందిరా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలంతా ఐక్యంగా ఉండలనే ఉద్దేశంతోనే ఈ చీరల పంపిణీ చేపట్టామని తెలిపారు. ఈ చీరలు మహిళా సంఘాల ఐక్యత, క్రమశిక్షణకు మారు పేరుగా నిలుస్తాయన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, ఇందిరా క్యాంటీన్లు, బస్సులతోపాటు పలు యూనిట్లలో అవకాశం తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలందరూ మహిళ సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోతుంది

## కుక్క కాటుకు కూడా మందు లేకపోతే ఎట్లా

## కేంద్ర మంత్రి బండి సంజయ్

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పత్తి రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. ప్రస్తుతం సీసీఐ ఎకరాకు 7 క్వింటాళ్ల వరకు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో, దాన్ని 9 క్వింటాళ్లకు పెంచాలని రైతులు వినతిపత్రం ద్వారా కోరారు. వాతావరణ మార్పులు, నీటి కొరత, మార్కెట్ లో అస్థిర పరిస్థితుల వల్ల తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీసీఐ కొనుగోలు ప్రమాణాలను సడలించేలా కేంద్ర స్థాయిలో చర్యలు తీసుకుంటానని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

### రైతు కూతురికి ఆర్థిక సాయం

ఇటీవల భారీ వర్షాలకు పంట నష్టపోయి బాధలో ఉన్న హుస్నాబాద్‌కు చెందిన తారవ్వను మంత్రి వ్యక్తిగతంగా పరామర్శించారు. ఆమెకు ముందే ఫోన్ చేసి ₹50,000 తక్షణ సహాయం పంపించి, ఈరోజు ఆమెను ప్రత్యక్షంగా కలిశారు.

### సౌకర్యాలపై మంత్రి అసహనం

తదుపరి కేంద్ర మంత్రి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రుల్లో మందులు, సూదులు,



ప్రాథమిక సదుపాయాలు కూడా లేని స్థితి దారుణమని వ్యాఖ్యానించారు. ఈ సందర్శనలో దాదాపు ₹1 కోటి విలువైన 15 ఆధునిక వైద్య పరికరాలు (ECG, అల్ట్రాసౌండ్, మైక్రోస్కోప్, మనిటరింగ్ సిస్టమ్స్ మొదలైనవి) ఎన్ఎండీసీ సీఎస్ఆర్ నిధుల ద్వారా అందజేశారు. "ఇచ్చిన పరికరాలు ఉపయోగించకపోతే... వాపస్ తీసుకుని ఇతర ఆసుపత్రులకు ఇస్తా. ఇకపై ఓ పేషెంట్ కూడా ఈ ఆసుపత్రి నుండి బయటకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు

కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ నిధులను సరిగా ఉపయోగించకపోవడం వల్లే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం తగ్గిందని బండి సంజయ్ విమర్శించారు. చెక్‌డ్యామ్‌లు కూలిపోవడం విషయమై స్పందిస్తూ ఇవి ప్రజల కోసం కాదు...కమీషన్ల కోసం కడుతున్నారు. నాసిరకం పనులపై విచారణ జరిపి కాంట్రాక్టర్ల ఆస్తులు సీజ్ చేయాలి" అన్నారు.



# రాజయ్య కుటుంబానికి పరామర్శ

**భీమదేవరపల్లి, మనచౌరాస్తా :** మణిక్యాపూర్ గ్రామానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు గురువారం పరామర్శించారు. రాజయ్య మరణం పట్ల కుటుంబ సభ్యులకు ఓదార్పు తెలిపారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు మంచిర్యాల జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పూదరి చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకన్న, స్థానిక నాయకులు ఊదరి కుమారస్వామి, రాజశేఖర్, వెంకట్రాజం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# 28న జానపద కళాకారుల రాష్ట్ర సదస్సు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సు ఈ నెల 28న కరీంనగర్‌లోని కళాభారతిలో జరుగనున్న సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ముల్కనూరు అంబేద్కర్ కూడలిలో సదస్సుకు సంబంధించిన పోస్టర్ను రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ జానపద కళలను కాపాడుకోవడం, కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం, వృద్ధ కళాకారులకు పెన్షన్‌లు మంజూరు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వేలాది జానపద మరియు వృత్తి కళాకారులు ఉన్నప్పటికీ ఇప్పటికీ వారికి సరైన గుర్తింపు, పథకాల లబ్ధి, ఉద్యోగావకాశాలు అందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బతుకమ్మ, బోనాల పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఉత్సవాల్లో కళాకారులకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కళాకారుల హక్కుల కోసం, ఒక్కడికొకరుగా కాకుండా ఏకబిగిన ముందుకు రావాల్సిన సమయం ఇదేనని ఆమె అన్నారు. 8న కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు అన్ని వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్ డాక్టర్ ఎదులాపురం తిరుపతి, బాలల హక్కుల ప్రజావేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి బైరి చంద్రశేఖర్, ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షురాలు గొల్లెన బాలమని, తాళ్లపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ సమీపంలో వైన్స్ వద్దని నిరసన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయానికి అతి సమీపంలో నడుస్తున్న మద్యం దుకాణాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ సోమవారం వైన్స్ షాప్ ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. దేవాలయం పక్కనే వైన్స్ నడపడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని ఆయన వ్యతిరేకించారు. ముఖ్యంగా దేవాలయానికి వచ్చే మహిళలు, వృద్ధులు, కుటుంబాలు అసౌకర్యానికి గురవుతున్నప్పటికీ అబ్కారీ శాఖ నిర్లక్ష్యం చూపడం బాధాకరమని మండిపడ్డారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, "పవిత్రమైన దేవాలయానికి సమీపంలో మద్యం దుకాణం నడవడం అనైతికం. ప్రజల అభ్యంతరాలను అధికారులు పట్టించుకోవాలి. లేకపోతే వైన్స్ ముందు నిరవధిక దీక్షకు దిగుతాను" అని హెచ్చరించారు.

# పాలకులను ప్రశ్నించాలి

## విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ భీమదేవరపల్లి మండలంలోనీ ఏ కెవిఆర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నాగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ యొక్క విశిష్టత , హక్కులు బాధ్యతలు మరియు రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాలపై విద్యార్థులతో చర్చిస్తూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య వైపు ప్రయాణించాలని అన్నారు, విద్యావేత్తలుగా ఎదగాలని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకోవాలని అంతేకాకుండా ఇతరులకు సైతం అవగాహన చేసే విధంగా ఉండాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనలో ఉంటుందని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మేధావిగా కొనియాడారు మహనీయుల యొక్క ఆలోచన విధానాలను,వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె ఎంత ముఖ్యమో భారత రాజ్యాంగం కూడా భారత దేశానికి అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ఏ కెవిఆర్



కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తూముల సదానందం,చుంచు ఐలయ్య, గాండ్ల పద్మ, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి ఆశీర్వాదం,లక్ష్మణ్ గౌడ్, వేముల జగదీష్, నాగిళ్ల సారయ్య, నాగిళ్ల చందర్,నాగిళ్ల శ్రీకాంత్, సిద్ధమల్ల రమేష్, ఎదలాపురం తిరుపతి, పెట్టెం కుమారస్వామి, ఒగ్గె శేఖర్,సిద్ధమల్ల శ్రీనివాస్, పోతునూరి సత్యనారాయణ, గొర్రె తామస్, తాళ్లపల్లి ఐలయ్య, తాడూరి చిరంజీవి, బుసమల్ల రాజు, రేణికుంట్ల ప్రసాద్, మ్యాక స్వామి, ఎల కిరణ్, తాడురీ చిరంజీవి, ఏకేవీఆర్ మరియు ఎస్ఆర్ టి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**బచ్చన్నపేట,మన చౌరాస్తా :** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని అని విఎస్ఆర్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ సురేందర్ రెడ్డి అన్నాడు. సోమవారం విఎస్ఆర్ నగర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రూబిన సూల్తాన ఆద్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వివోలు గోవింద,సిద్దేశ్వరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ్డు యాదయ్య,గౌడగు కనకరావు,సనాది రామచంద్రం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.